క్లుప్తంగా

మంత్రి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని టేకుమట్లలో బీఆర్‌ఎస్ మండల నాయకుడు కంచర్ల శ్రీధర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం నిర్వహించిన ఉప్పలమ్మ తల్లి పండుగకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కుంట్ల సుదర్శన్‌రెడ్డి, కుంట్ల భీష్మారెడ్డి, ఉయ్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ మృతి తీరని లోటు



అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : మాజీ జెడ్పీటీసీ, పెద్దగట్టు మాజీ చైర్మన్ మామిడి ప్రసాద్‌యాదవ్ మృతి బీఆర్‌ఎస్‌కు తీరని లోటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ప్రసాద్ మృతదేహానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ప్రసాద్ అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఉన్నారు. అలాగే పిల్లలమర్రిలో మృతి చెందిన రైతు ఉల్లెందుల లింగయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడి భిక్షం, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న దొంగరి యుగేందర్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకుడు ఖమ్మంపాటి లింగయ్య ఇటీవల మరణించారు. దీంతో బాధిత కుటుంబాన్ని డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, ఎంపీపీ నెమ్మాది భిక్షంలు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, సర్పంచ్ షరీపుద్దీన్, ఇంద్రసేనారావు, పేర్ల శ్రీధర్, మురళీ, నాగార్జున, వెంకన్న తదితరులు ఉన్నారు.

ప్రజల దృష్టిని మళ్లించేందుకే..

నూతనకల్ : లిక్కర్ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే బీఆర్‌ఎస్ ఆందోళన బాట పట్టిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాప రవికుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈడీ విచారించగా అరెస్టు అవుతారనే భయంతోనే బీఆర్‌ఎస్ కొత్త ఎత్తుగడ వేసి బండి సంజయ్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తోందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, జక్కుల ఉప్పలయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దాతల సాయం

మునగాల : మండలంలోని నేలమర్రిలో 20 మంది నిరుపేదలకు అదే గ్రామానికి చెందిన బచ్చలకూరి సాయిలు (దావీదు), కనకమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు, రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు బచ్చలకూరి సుందర్‌రావు–స్వరూపరాణి దంపతులు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బచ్చలకూర అరుణశ్రీ, బచ్చలకూరి ముత్తమ్మ, రాంపంగు మంగమ్మ, వెంకటమ్మ, కొలకపంగు రాములు, బచ్చలకూరి చిన వెంకయ్య, బచ్చలకూరి ప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్ల పంపిణీ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాజేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో ఆదివారం రెండవ విడత సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సైకిళ్లను బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ముదిరెడ్డి రంగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగు నాయక్, నాగయ్య, పల్లె సైదులు, బొమ్మకంటి లింగయ్య, దూబని సైదులు, రాజేష్, గంగరాజు, సందీప్, వినయ్, సతీష్ పాల్గొన్నారు.



సైకిళ్లు పంపిణీ చేస్తున్న రంగారెడ్డి

సాగు చేస్తూ.. శిక్షణ పొందుతూ

- పంటల సాగుపై క్షేత్రస్థాయిలో శిక్షణ పొందుతున్న అగ్రికల్చర్ విద్యార్థులు
- 3 నెలలుగా సాగు పనుల్లో నిమగ్నం

పెన్‌పహాడ్ : హర్యానాలోని ప్రభుదయాళ్ యునివర్సిటీలో అగ్రకల్చర్ విభాగంలో బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా మూడు నెలలుగా క్షేత్రస్థాయిలో వ్యవసాయం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రాలకు చెందిన 29మంది విద్యార్థులు అగ్రికల్చర్ విభాగంలో నాలుగో సంవత్సరం చదువుతున్నారు. వారంతా క్షేత్రస్థాయిలో వ్యవసాయంపై అవగాహన పెంచుకునేందుకు మండల పరిధిలోని పలువురి రైతుల వ్యవసాయ భూముల్లో సాగు పనులను పరిశీలిస్తున్నారు. వివిధ రకాల పంటలు సాగు చేసే విధానాన్ని నేరుగా పరిశీలిస్తూ శిక్షణ పొందుతున్నారు. అంతేకాకుండా పుస్తక పఠనం ద్వారా తమకు తెలిసిన వ్యవసాయ విషయాలను రైతులకు తెలియజేస్తున్నారు.

పంటలు ఎంచుకొని..

ఆరు నెలల రావేఫ్ (గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం) ద్వారా విద్యార్థులు 5రకాల పంటలను ఎంపిక చేసుకున్నారు. వరి, మిర్చి, కూరగాయల పంటలను ఎంపిక చేసుకొని రైతులు సాగు చేస్తున్న తీరును పరిశీలిస్తున్నారు. పంటల దిగుబడిని పెంచడం కోసం తాము పుస్తకాల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని రైతులకు తెలియజేస్తున్నారు. వారంతా వ్యవసాయ పనులు చేస్తూ సమయానుకూలంగా పంటలకు సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు.



విత్తనాలు విత్తుతున్న విద్యార్థులు



జీవామృతంపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన..

కాంప్లెక్స్ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచడం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందడంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. జీవామృత ఎరువులను తయారు చేసుకోవడం, వర్మికంపోస్టు మొదలగు ఎరువుల తయారీ, తదితర విషయాలపై రైతులకు ప్రయోగాత్మకంగా వివరిస్తున్నారు.

సాగు విధానం పరిశీలిస్తున్నాం



వ్యవసాయ సాగులో రైతులు అవలంభిస్తున్న సాగు విధానాలు తెలుసుకుంటున్నాం. పంటల సంరక్షణ కోసం వారు చేపడుతున్న సస్యరక్షణ చర్యలను పరిశీలిస్తున్నాం. అంతేకాకుండా మాకు తెలిసిన విజ్ఞానాన్ని రైతులకు తెలియజేస్తున్నాం.

- సదాన, విద్యార్థి, నల్లగొండ జిల్లా

సాగుపై అవగాహన



వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో ఏర్పడుతున్న మార్పులపై విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే రావేఫ్ (గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం) ముఖ్య ఉద్దేశం. విద్యార్థులు పంట పొలాల్లో నేరుగా పనిచేయడం.. సాగు చేస్తున్న రైతుల నుంచి వివరాలు సేకరించడం వల్ల వారికి వ్యవసాయంలోని మెళకువలు అర్థమవుతాయి.

- సరేష్, రావేఫ్ కేవీకే ప్రోగ్రాం ఇన్‌చార్జ్

నేడు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

నూతనకల్ : శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో నేడు నియోజకవర్గ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్ కుమార్ హాజరవుతారన్నారు. బంజారా సంఘం నాయకులు, బంజారా ఉద్యోగస్తులు, యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, గిరిజన నాయకులు గుగులోతు శంకర్ నాయక్, సురేందర్ నాయక్ పాల్గొన్నారు.

పీడిత ప్రజల పక్షపాతి విక్రమన్న



నివాళులర్పిస్తున్న నాయకులు



చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో..

దురాజ్‌పల్లి : పీడిత ప్రజల కోసం, సమసమాజ స్థాపన కోసం పోరాడి అమరులైన సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు విక్రమన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పోరాడాలని ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం విక్రమ్ 30వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, దళిత బహుజన మహాసభ కన్వీనర్ వెంకట్ యాదవ్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, జీవన్, పద్మ, వాజీద్, చిరంజీవి, శైలజ, సలీం తదితరులు పాల్గొన్నారు.

విక్రమన్న చిరస్మరణీయుడు

పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన విక్రమన్న చిరస్మరణీయుడని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. ఆదివారం విక్రమన్న వర్ధంతి సందర్భంగా స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూనుకుంట్ల సైదులు, సామ నర్సిరెడ్డి, పిడమర్తి భరత్, వంశీ, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలతో ఇబ్బందులు



మాట్లాడుతున్న ఎల్సోజు నరేష్

తిరుమలగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ అన్నారు. త్వరలో జరగబోయే హాత్‌సే హాత్ జోడో యాత్రను ఉద్దేశించి ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, నాయకులు గంటా అమరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, సర్పంచ్‌లు రామోజీ, ప్రేమ్, ప్రసాద్, నాయకులు లాక్యా, నాయిని నర్సన్న, యాదగిరి, పరశురాములు, రాజు, మల్లయ్య, రాములు నాయక్, సుధాకర్, గజ్జి లింగన్న, కృష్ణ, బాలకృష్ణ, శ్రీను, మహేష్, రామ్‌సింగ్, మల్లేష్, అశోక్, మధు, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి కళాకారుల ప్రచారం

అర్వపల్లి : కంటి వెలుగుతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆదివారం నాణ్యతండా, కొమ్మాల ఆవాస గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆట, పాట, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే హరితహారం, సీజనల్ వ్యాధులు, నీటి సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, ఉపేందర్, లక్ష్మణ్, జి.మంజుల, కె.నాగలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

వాగు పొంగితే రాకపోకలు బంద్!

- కాసర్లపహాడ్ వాగుపై బ్రిడ్జి నిర్మాంచాలని ప్రజల వినతి

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీ ఆవాసం తూర్పుతండా ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే హడలెత్తి పోతుంటారు. కాసర్లపహాడ్–కొమ్మాల పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి తండా వరకు 3కి.మీ రహదారి పూర్తిగా మట్టిరోడ్డే. అయితే కాసర్లపహాడ్ చెరువు నుంచి తండాకు వెళ్లే దారి మొదట్లో వాగులోనుంచి వెళ్లాల్సి ఉంటుంది. కాసర్లపహాడ్‌లోని మూడు చెరువుల వరద ఈ వాగు నుంచే వెళ్తుంది. దీంతో వర్షాకాలమైతే ఈ తండా గిరిజనులు ఈ దారిలో ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వాగు పొంగినంత కాలం రాకపోకలు నిలిచిపోతుంటాయి. ఈ వాగుపై బ్రిడ్జి నిర్మించాలని తండా గిరిజనులు అధికారులకు ఎంతో కాలంగా మొరపెట్టుకుంటున్నారు.

మట్టి రోడ్డుతో అవస్థలు..

ఈతండాకు వెళ్లే దారి మట్టిరోడ్డు కావడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈదారి పూర్తిగా గుంతలమయమై పాదచారులు సైతం నడిచి వెళ్లలేని విధంగా తయారైంది. దారి సరిగా లేకపోవడం, గ్రామానికి వెళ్లే రోడ్డుపై వాగు ఉండటంతో ప్రయాణికులకు రెండు రకాలుగా ఇబ్బందులు తప్పడంలేదు. వర్షాకాలంలోగా అయినా ఈవాగుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ఈ రహదారిపై తండావాసులతోపాటు కాసర్లపహాడ్ గ్రామ రైతులు కూడా నిత్యం తిరుగుతుంటారు. ఈదారి వెంటే గ్రామ రైతుల భూములు ఉన్నాయి. వ్యవసాయ పనులకోసం నిత్యం గ్రామస్తులు ఈదారి గుండా వెళ్తారు. రెండు గ్రామాలకు ఉపయోగపడే దారిని బీటీగా మార్చి, వాగుపై బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



వాగులోనుంచే వెళ్తున్న ప్రజలు, విద్యార్థులు(ఫైల్)

వర్షాలు పడితే ఎటూ వెళ్లలేం



మా తండా నుంచి అర్వపల్లికి వెళ్లే దారిలో కాసర్లపహాడ్ చెరువు కట్ట వద్ద వాగుపై బ్రిడ్జి నిర్మించాలి. వర్షాలు పడినప్పుడు వాగు పొంగితే వరదతో ఎటూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది.

- కేతావత్ సైదులు, విద్యార్థి, తూర్పుతండా

రాకపోకలకు ఇబ్బందులు



మా తండా రోడ్డును బీటీగా మార్చి, వాగుపై బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు ఎంతో కాలంగా మొరపెట్టుకుంటున్నాం. మట్టి రోడ్డు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం.

- ధరావత్ రమేష్, రైతు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

తుంగతుర్తి : విద్యార్థులకు శారద సేవా నిధి ట్రస్ట్ సభ్యులు ఉచితంగా పరీక్ష సామగ్రిని అందించడం అభినందనీయమని వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శారద సేవా నిధి ట్రస్ట్ సభ్యులు అందజేసిన పరీక్ష ప్యాడ్లను టెన్త్, ఇంటర్ విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాల కోసం చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరేకంటి విజయ్, శారద నిధి ట్రస్ట్ అధ్యక్షుడు అక్కెనపల్లి శ్రీనివాస్, ఉప్పుల లింగయ్య, రెడ్డబోయిన నాగరాజు, బాతే కమలాకర్, సుధాకర్, ఝాన్సీ, సతీష్, అరుణ్, గ్రామస్తులు నిరంజన్‌రెడ్డి, సింహాద్రి, రమేష్, రాంమూర్తి, నాగరాజు, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న శారద నిధి ట్రస్ట్ సభ్యులు

ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



రామన్నగూడెంలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న శివారెడ్డి, రాజేందర్‌రెడ్డి

అర్వపల్లి : క్రీడలు శారీరక దారుఢ్యానికి దోహదపడుతాయని క్రీడల నిర్వాహకుడు కేతిరెడ్డి శివారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెంలో ఆదివారం అనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు ఈ నెల 17 వరకు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనిరెడ్డి లక్ష్మీకాంతరెడ్డి, ఆనంద్‌రెడ్డి, కేతిరెడ్డి కార్తీక్‌రెడ్డి, వంగూరి నరేష్, వీరయ్య, గణేష్, సాయి, రేకల సైదులు, సోమ్లా పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి



కోదాడరూరల్ : గ్రామీణ వైద్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వర్తక సంఘం భవన్‌లో జరిగిన గ్రామీణ వైద్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ వైద్యులు గ్రామాల్లో పేద ప్రజలకు ఉత్తమ సేవలు అందించి పేరు సంపాందించుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో గ్రామీణ వైద్యులకు తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. గ్రామీణ వైద్యుల అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించి భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూతం శ్రీనివాసరావు, భుజంగరావు, వెంకన్నగౌడ్, నాగరాజు, కాసాని సత్యం, అంజిరెడ్డి, నాగరాజు, ఖాజా, సౌరీ, శ్రీకాంత్ ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్టూడెంట్ కోఫోకాన్ కరాటే విద్యార్థులకు బెల్టులను ప్రదానం చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని, ముఖ్యంగా ఆడపిల్లలకు ఈ శిక్షణ ఇప్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కరాటే క్లబ్ కోచ్ ఆరె. మాధవిలత, నవీన్, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిలుకూరు : చిలుకూరులో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నిధులు రూ.2 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ కొడారు బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యవంతంగా, సకాలంలో పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, గ్రంథాలయం చైర్మన్ అంబాల వెంకటి, నాయకులు కస్తూరి సైదులు, కొల్లు సత్యనారాయణ, బెల్లంకొండ సైదులు, షేక్ పాషా, మహమూదా బేగం, వీరబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

తుంగతుర్తి : మండల పరిధిలోని అన్నారం గ్రామంలో డ్రెయినేజీ నిర్మాణ పనులను సర్పంచ్ మిట్టగడ్డుల అనోక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3లక్షలతో గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒంటెల కృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు కటకం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, సుజాత, సోమమ్మ, ధనమ్మ, మల్లమ్మ, అనిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ అనోక్, తదితరులు

పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్మీడియట్ పరీక్ష పత్రాలు



తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌కు చేరిన ప్రశ్నపత్రాలు

తుంగతుర్తి : ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు సెట్–2 ఆదివారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ఈ సందర్భంగా ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ శ్యామలత మాట్లాడారు. ఇంటర్ పరీక్షలకు సంబంధించి సెట్–2 పరీక్ష పత్రాలు వచ్చాయని తెలిపారు. ఈ ప్రశ్నపత్రాలను పోలీస్‌స్టేషన్‌లోని స్ట్రాంగ్ రూంలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఓ శ్రీనివాస్, సతీష్, సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలి

నాగారం : ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలతో ప్రజల్లో ఐకమత్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దీన్‌దయాల్, మేడెబోయిన యాదగిరి, దేశగాని నర్సయ్య, బొబ్బిలి భార్గవ్, వంగూరి మహేష్, అనంతుల సోమేష్, మంగదుడ్ల రమేష్, యాదవ సంఘం నాయకులు మంగదుడ్ల దశరథ, మంగదుడ్ల రమేష్, కన్నెబోయిన లింగరాజు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న రామచంద్రయ్య

క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు

నాగారం : ఫణిగిరి సీఎస్ఐ చర్చిలో ఆదివారం కరీంనగర్ అధ్యక్ష మండల ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘకాపరి జి.రత్నాకర్ మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ముదిగొండ లాజర్, కర్ణ, మాణిక్యం, స్వామిదాస్, అనిల్‌ప్రకాశ్, భాస్కర్, ముదిగొండ కళమ్మ, గోరెంట్ల జయమ్మ, సంగెం, యాదమ్మ, అమిత, మరియా, వసంత, పరిమళ, శ్వేత, సారమ్మ, స్మిత ఉపేంద్ర, కరుణ పాల్గొన్నారు.

అనాథలకు దుస్తులు అందజేత

నాగారం : ఫణిగిరి మదర్‌థెరిస్సా మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఆదివారం తుంగతుర్తికి చెందిన బీఆర్‌ఎస్ మండల నాయకుడు చెరుకు పరమేష్ తన జన్మదినం సందర్భంగా అనాథలకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కూరం వెంకన్న, చిప్పలపల్లి ఉపేందర్, ఎర్ర రమేష్, తడకమల్ల సైదులు, జలేందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న చెరుకు పరమేష్

14 నుంచి కోడూరులో 'కంటి వెలుగు'

అర్వపల్లి : కోడూరులో ఈనెల 14 నుంచి కంటి వెలుగు కార్యక్రమం మొదలవుతుందని కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌ఓ చరణ్ తెలిపారు. సోమవారంతో కొమ్మాలలో కంటి వెలుగు కార్యక్రమం పూర్తవుతుందని, ఆ వెంటనే కోడూరులో ప్రారంభించనున్నట్లు చెప్పారు.

నేటి నుంచి సొడమ్మ జాతర

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలో సోమవారం నుంచి బుధవారం వరకు సొడమ్మ జాతర జరగనుందని యాదవులు తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. సోమవారం సొడమ్మ, యలమంచమ్మ, లింగమంతుల స్వామి దేవాలయాల చుట్టూ గంపల ప్రదక్షిణ, అనంతరం బలిహరణం నిర్వహించనున్నారు. మంగళవారం పొడుపుగొర్రె కార్యక్రమం, బుధవారం పట్నం వేయనున్నారు.

కాంగ్రెస్ హయాంలోనే మేలు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాపుగల్లులో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను ప్రారంభించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కొందరు నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు పేరుతో వేల కోట్ల కుంభకోణం జరిగినా ప్రభుత్వం ఎలాంటి విచారణ జరపకపోవడం ఎంటని ప్రశ్నించారు. ఈ కుంభకోణంలో అధికారులతో పాటు బీఆర్‌ఎస్ నాయకులకు కూడా వాటాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఉన్న గుట్టల నుంచి మట్టిని తవ్వి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఇర్ల సీతరాంరెడ్డి, కాసాని రామారావు, ముత్తవరపు వీరయ్య, పోలంపల్లి వీరబాబు, కాసాని శ్రీనివాస్, అన్నబత్తుల సుధాకర్ ఉన్నారు.

సాయిబాబా మందిర వార్షికోత్సవం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఆదివారం షిరిడీ సాయిబాబా మందిర వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరాన్ని పూలతో అలంకరించారు. బాబా వారికి పంచామృతాలు, పండ్ల రసాలతో విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. నిరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాల వినియోగం గావించారు. కార్యక్రమంలో అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.